# కరోనా వైరస్ పై అధికంగా శోధించే ప్రశ్నలు

1. **2019 కొత్త వైరస్ ఏంటి (కొవిడ్-19)?**

కరోనా వైరస్ అనేది ఒక వైరస్ కు సంబంధించిన పేరు కాదు. ఈ వైరస్ లు అనేవి శ్వాసకోశ సంబంధిత కుటుంబానికి చెందినవి, వాటి ఉపరితలంపై చేరే కిరీటం లాంటి ముళ్లకు ఆ పేరు పెట్టారు. ఈ వైరస్ జంతువులు మరియు మనుషులకు వ్యాధిని కలుగజేయవచ్చు. కరోనా వైరస్ లు అత్యంత వేగంగా వ్యాప్తి చెందే అంటువ్యాధి. ఇది వ్యక్తి నుంచి వ్యక్తికి వ్యాప్తి చెందుతుంది. ఇవి భయంకరంగా పరివర్తనం చెందుతూ వేగంగా కొత్త లక్షణాలను చేర్చుకుంటాయి. ఇవి సాధారణ జలుబు నుంచి ప్రాణాంతక న్యుమోనియా / శ్వాసకోశ సంబంధ నాళాల్లో ఇన్ ఫెక్షన్లు కలుగజేస్తుంది. ప్రత్యేకించి ఇది వరకే పలు వ్యాధులతో బాధపడుతున్న వారిలో వేగంగా వ్యాప్తి చెందే అవకాశముంది.

ఈ వైరస్ లు మనుషుల్లో శ్వాసకోశ సంబంధిత ఇన్ ఫెక్షన్లు అయిన సాధారణ జలుబు నుంచి అత్యంత ప్రమాదకరమైన వ్యాధులైన మిడిల్ ఈస్ట్ రెస్పిరేటరి సిండ్రోమ్ (మెర్స్) మరియు సివియర్ అక్యూట్ రెస్పిరేటరి సిండ్రోమ్ (సార్స్)లను కలుగజేయవచ్చు. మనుషుల్లో ఇది వరకు గుర్తించబడని కొత్తజాతి. ఈ వైరస్ లకు ఇప్పుడు కొవిడ్-19 లేదా సార్స్ కోవ్-2 గా పేరు పెట్టారు.

*కొవిడ్-19 అనేది ఏమిటి?*

ఐక్యరాజ్య సమితికి చెందిన ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ), ప్రపంచ జంతు ఆరోగ్య సంస్థ మరియు ఆహారం మరియు వ్యవసాయ సంస్థలు ఉమ్మడిగా అంగీకరించిన మార్గదర్శకాల ప్రకారం కొత్త వైరస్ కు(వ్యాధికి) కొవిడ్-19 (కరోనా వైరస్ వ్యాధి-19) అని అధికారికంగా పేరు పెట్టాయి.

2. **కొవిడ్-19 అనేది సార్స్ వైరస్ లేదా మెర్స్ లాంటిదేనా?**

కాదు. కరోనా వైరస్ లు అనేవి శ్వాసకోశ సంబంధిత కుటుంబానికి చెందినవి, వాటి ఉపరితలంపై చేరే కిరీటం లాంటి ముళ్లకు ఆ పేరు పెట్టారు. కొన్ని కరోనా వైరస్ లు ప్రజల్లో జలుబు వంటి వ్యాధులు కల్గిస్తుండగా, ఇతర రకాల వైరస్ లు పశువులు, ఒంటెలు మరియు గబ్బిలాల్లో కొన్ని రకాల వ్యాధులు కలుగజేస్తాయి.

ఈ వైరస్ మనుషులు మరియు పశువుల్లో వ్యాధులు కలుగజేయవచ్చు. కరోనా వైరస్ లు అత్యంత వేగంగా వ్యాప్తి చెందే అంటువ్యాధి. మరియు ఇది వ్యక్తి నుంచి వ్యక్తికి వ్యాప్తి చెందుతుంది. ఇవి ప్రాణాంతకంగా పరివర్తనం చెందుతూ వేగంగా కొత్త లక్షణాలను చేర్చుకుంటాయి. జంతువుల్లో సోకే కరోనా వైరస్ లు మనుషులకు సోకడం అరుదు. ఇది సార్స్-కొవ్ మరియు మెర్స్-కొవ్ లతో జరిగింది. ఉదాహరణకు, మెర్స్-కొవ్ (మిడిల్ ఈస్ట్ రెస్పిరేటరి సిండ్రోమ్ కరోనా వైరస్) ఒంటెల నుంచి సంభవిస్తే సార్స్ (సివియర్ అక్యూట్ రెస్పిరేటరి సిండ్రోమ్) అనేది పిల్లుల నుంచి సోకింది.

కొవిడ్-19ను కలుగజేసే వైరస్ అనేది ఒక జంతువులో కనిపించి మనుషులకు వ్యాప్తి చెందిందని భావిస్తున్నారు. కొవిడ్-19ను కలుగజేసే కరోనా వైరస్ సార్స్-కొవ్ కు చాలా దగ్గరగా ఉంది. మరింత సమాచారం కోసం పరిశోధనలు కొనసాగుతున్నాయి. సందర్భాన్నిబట్టి మరియు అందుబాటులోకి వచ్చిన సమాచారం ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయబడుతుంది.

3. **కొవిడ్-19 లక్షణాలేంటి?**

శరీరంలోకి ఈ వైరస్ ప్రవేశించిన తర్వాత 2-14 రోజుల్లో వ్యాధి లక్షణాలు బయటపడొచ్చు మరియు వ్యాధి తీవ్రతలో హెచ్చుతగ్గులు ఉండవచ్చు.

Apollo HOSPITALS

**సిస్టమిక్ డిజార్డర్స్**

జ్వరం, దగ్గు, అలసట, కఫం రావడం, తలనొప్పి, దగ్గినప్పుడు రక్తం కారడం, తీవ్ర గుండెనొప్పి, రక్తంలో ఆక్సిజన్ సరఫరా తగ్గడం, ఆయాసం, తెల్లరక్త కణాలు తగ్గడం, డయేరియా

**రెస్పిరేటరి డిజార్డర్స్**

ముక్కు కారడం, తుమ్ములు, గొంతు నొప్పి, న్యుమోనియా, ఊపిరితిత్తులు వాచి తీవ్రఅస్పష్టతకు గురికావడం, ఆర్ఎన్ అమియా, అక్యూట్ రెస్పిరేటరి డిస్ట్రెస్ సిండ్రోమ్

- కొవిడ్-19 సర్వసాధారణ లక్షణాలు జ్వరం, నీరసం మరియు పొడి దగ్గు
- కొంతమంది రోగులు ముక్కు పట్టేయడం, ముక్కు కారడం, గొంతు నొప్పి లేదా డయేరియాతో బాధపడొచ్చు. ఈ లక్షణాలు తేలికపాటిగా మొదలై క్రమంగా తీవ్రమవుతాయి. కొంతమందిలో వైరస్ సోకినా ఎలాంటి లక్షణాలు అభివృద్ధి చెందవు. వారిలో అనారోగ్యం కూడా అనిపించదు.
- చాలా వరకు (దాదాపు 80శాతం) ప్రజలు ప్రత్యేక చికిత్స లేకుండానే వ్యాధి నుంచి బయటపడతారు.. కొవిడ్-19 సోకిన ప్రతి ఆరుగురిలో ఒకరు తీవ్రంగా అనారోగ్యానికి గురై శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతారు.
- వృద్ధులు మరియు అధిక రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు లేదా మధుమేహం వంటి వాటితో బాధపడుతూ మందులు వాడుతున్నవారిలో ఈ వ్యాధి ఎదుగుదల మరింత అనారోగ్యానికి గురిచేస్తుంది..
- **కొవిడ్-19 మరియు ఇంతకుముందు కరోనా వైరస్ ల మధ్య లక్షణాలలో సారూప్యతలు**- జ్వరం, పొడి దగ్గు, ఆయాసం, ఛాతీ సీటీ స్కాన్లలో ఊపిరితిత్తులు వాచి తీవ్ర అస్వస్థత నెలకొనడం
- **కొవిడ్-19 తో ఉన్న ప్రత్యేక లక్షణం**- యుఆర్ఐ లక్షణాల వల్ల దిగువ శ్వాసమార్గాన్ని లక్ష్యంగా చేసుకొని ఛాతీ రేడియోగ్రఫీపై ఊపిరితిత్తుల పైభాగంలోని లోబ్‌లోకి చొరబడటం, కొన్ని సందర్భాల్లో రక్తంలో ఆక్సిజన్ సరఫరా తగ్గి ఆయాసం అధికమవుతుంది.

## 4. కొవిడ్-19 వ్యక్తి నుంచి వ్యక్తికి వ్యాప్తి చెందుతుందా?

అవును. కొవిడ్-19 బాధితుడు దగ్గినప్పుడు లేదా శ్వాస వదిలినప్పుడు లేదా తుమ్మినప్పుడు నోరు లేదా ముక్కు నుంచి వెలువడే చిన్న తుంపర్ల ద్వారా వ్యాధి మరొక వ్యక్తికి వ్యాపిస్తుంది.. తుంపర్లు బాధితుడి చుట్టూ ఉన్న ఉపరితలంపైనా మరియు వస్తువులపైనా పడతాయి. ఈ ఉపరితలం లేదా వస్తువులు తాకి తమ చేతులతో కళ్లు, ముక్కు, నోటిని ముట్టుకుంటే కొవిడ్-19 సోకుతుంది. వీటితోపాటు కొవిడ్-19 సోకిన వ్యక్తి దగ్గినప్పుడు, లేదా శ్వాస వదిలినప్పుడు వెలువడే తుంపర్ల తో కూడిన గాలి పీల్చినప్పుడు కూడా కొవిడ్-19 సోకుతుంది. అందువల్ల ఈ వ్యాధి సోకిన వ్యక్తికి కనీసం ఒక మీటరు (3 ఫీట్లు) దూరంగా ఉండటం తప్పనిసరి.

గాలి ద్వారా సోకే వ్యాధి సంక్రమణపై పరిశోధన కొనసాగుతోంది. అంతుచిక్కని లక్షణాలతో సంక్రమించడం లేదా సంక్రమించడం వివరించలేనిదిగా ఉండటంతో ఇది ఈ మధ్యనే 'వేగంగా వ్యాప్తిచెందే' హోదాను పొందింది.

## 5. కొవిడ్-19ను నిర్ధారించడం ఎలా?

మీలో కనిపించే సంకేతాలు, లక్షణాలను బట్టి మీ డాక్టర్ మీకు కొవిడ్-19 ఉందో లేదో గుర్తిస్తారు. నిర్ధారణ కష్టతరం కావొచ్చు. ఎందుకంటే బాగా జలుబు చేయడం లేదా ఏదైనా ఇతర ఫ్లూ తో బాధపడటం తేలికపాటి కొవిడ్-19 కేసులుగా కనిపించవచ్చు. ల్యాబోరేటరీ పరీక్ష వైరస్ ను నిర్ధారిస్తుంది. శ్వాసకోశ నమూనాలను ల్యాబ్ లలో పరీక్షించడం ద్వారా నిర్ధారణ జరుగుతుంది. కరోనా వైరస్ కు చెందిన కొన్ని జాతులు సాధారణ జలుబును కలిగించవచ్చు. ఈ రకమైన వాటిని తేల్చడం కోసం హెల్త్ కేర్ ప్రొవైడర్లు పాజిటివ్ పరీక్షలు నిర్వహించవచ్చు. ప్రభుత్వ

ఆధ్వర్యంలో భారతదేశంలోని పుణెలో ఉన్న నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవీ) మాత్రమే కొవిడ్–19 ను కలుగజేసే సార్స్–కొవ్–వి–2 వైరస్ ను నిర్ధారిస్తుంది.

## 6. కొవిడ్–19 వ్యాప్తి మొదలైన చైనా లేదా ఇతర దేశాలు లేదా ప్రాంతాలకు నేను ప్రయాణించవచ్చా?

కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ (ఎంఓహెచ్ఎఫ్ డబ్ల్యూ) మంత్రిత్వశాఖ కొవిడ్ –19పై ఫిబ్రవరి 26, 2020న జారీ చేసిన ప్రయాణ సూచనల ప్రకారం **చైనా ప్రయాణాలు మానుకోవాలని** సలహా ఇవ్వడం జరిగింది. అప్పటి నుంచి చైనాకు వెళ్లే ప్రయాణికులు తిరిగి వచ్చే సమయంలో క్వారెటైన్ చేయబడతారు. సింగపూర్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, ఇస్లామిక్ రిపబ్లిక్ ఇరాన్, ఇటలీ వంటి దేశాలకు అనవసర పర్యటనలు వద్దని సూచించడం జరిగింది. . కొరియా, ఇరాన్, ఇటలీ వంటి దేశాల నుంచి ఇండియా వస్తున్నవారుగానీ లేదా ఈ దేశాల్లో పర్యటించి ఇండియాకు వచ్చిన వారినిగానీ14 రోజులపాటు క్వారెంటైన్ చేయవచ్చు.

## 7. కొవిడ్–19ప్రబలిన దేశాల్లో ఇటీవల ప్రయాణించి అనారోగ్యానికి గురైతే ఏం జరుగుతుంది?

మీరు కొవిడ్–19 ప్రబలిన దేశంలో గడిపి వచ్చిన 14 రోజులలోపు జ్వరం, దగ్గుతో బాధపడుతూ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడుతుంటే, మీరు కచ్చితంగా.

- **వైద్య సహాయం తీసుకోవాలి**–డాక్టర్ లేదా ఎమర్జెన్సీకి ముందు ఫోన్ చేసి మీ ఇటీవలి ప్రయాణ వివరాలు మరియు మీ ఆరోగ్య లక్షణాలు వివరించండి.
- ఇతరులతో కలవకూడదు.
- అనారోగ్యంతో బాధపడుతుంటే ప్రజా రవాణావ్యవస్థలోతిరగకూడదు.
- దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు మీ ముక్కు, నోటికి టిష్యూ లేదా, పరిశుభ్రమైన గుడ్డ అడ్డుపెట్టుకోవాలి.
- వైరస్ వేరొకరికి సోకకుండా మీ చేతులను తరచూ సబ్బుతో లేదా నీటితో 20 సెకన్లపాటు కడుక్కోండి.
- దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు లేదా చీదిన వెంటనే మీ చేతులను సబ్బుతో లేదా నీటితో కడుక్కోండి.
- సబ్బు మరియు నీళ్లు అందుబాటులో లేనప్పుడు 60శాతం నుంచి 95శాతం ఉన్న ఆల్కాహాల్ ఆధారిత హ్యాండ్ శానిటైజర్ తో మీ చేతులు శుభ్రపరుచుకోవచ్చు. చేతులు మురికిగా కనిపించిన ప్రతిసారి సబ్బు మరియు నీటితో కడుక్కోండి. (***ఆధారం: సీడీసీ***)

## 8. ఈ వైరస్ కు వ్యాక్సిన్ ఉందా?

చైనాలోని వుహాన్ లో దగ్గు, జ్వరం మరియు న్యూమోనియా వంటి తీవ్రమైన కేసులతో ఈ కొత్త కరోనా వైరస్ (కొవిడ్–19) ప్రారంభమై మూడు నెలలే కావొస్తున్నందువల్ల ఇప్పటి వరకు కొవిడ్–19 నివారణకు ఎలాంటి వ్యాక్సిన్ అందుబాటులోకి రాలేదు. కొవిడ్–19 నివారణకు ఎలాంటి ప్రత్యేక యాంటివైరల్ చికిత్స సిఫార్సు చేయబడలేదు. కొవిడ్–19 బాధితులు లక్షణాల నుంచి ఉపశమనానికి సహాయక చికిత్స పొందాలి. తీవ్రమైన కేసులకు ముఖ్యమైన అవయవాల పనితీరుకు సహాయక చికిత్స పొందాలి. ఈ వ్యాధిని నివారించడానికి ఈ వైరస్ బారిన పడకుండా ఉండటమే ఉత్తమ మార్గం.

ప్రపంచమంతా ముఖాలకు మాస్కులు, వివిధ దేశాల్లోని మెగా సిటీలు మూతబడటం మరియు ప్రయాణికులపై నిషేధాజ్ఞలకు దారితీస్తున్న ఈ వైరస్ భయపెడుతున్నట్లు ప్రాణాంతకమైనదేమి కాదు. ఇప్పటి వరకు, డబ్ల్యూహెచ్ఓ అంచనా ప్రకారం కొవిడ్–19 మరణాలు ప్రపంచవ్యాప్తంగా 3.4శాతం. ఇది గతంలో వ్యాపించిన మెర్స్ మరియు సార్స్ వంటి కరోనావైరస్ ల కంటే తక్కువ. ఇది వేగంగా సోకే అంటువ్యాధి అయినప్పటికి కొవిడ్–19 బాధితుల్లో మెజార్టీ ప్రజలు వారం లేదా రెండువారాల్లో ఎలాంటి ఆసుపత్రిలో చేరుకుండానే కోలుకున్నారు.

Apollo HOSPITALS

కొవిడ్-19 సోకిందనే అనుమానాలున్న వారు వెంటనే వైద్య సహాయం పొందాలి.

## 9. ఇలాంటి సందర్భాల్లో హెల్త్ కేర్ ప్రొవైడర్లు, ల్యాబ్ లు, ఆరోగ్య శాఖలు ఏం చేయాలి?

ప్రభుత్వం ప్రస్తుతం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం కొవిడ్-19 అనుమానిత/సోకిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటు ఆసుపత్రుల్లో చేర్చుకోరాదు.

అపోలో ఆసుపత్రులు ఎమర్జెన్సీ, ఓపీడీ (ఫిజిషియన్ ఆఫీసులు), అపోలో హెల్త్ చెక్ మరియు ఇంటర్నెషనల్ పేషంట్ లాంజ్ లకు వర్తించేలా **టెన్ పాయింట్ యాక్షన్ ప్లాన్** ను ప్రారంభించి అమలు చేస్తున్నాయి.

**కొవిడ్యాక్షన్టెన్**

1. సిబ్బంది ఎల్లప్పుడూ చేతులను పరిశుభ్రంగా ఉంచుకునేలా నిబంధనలు పాటించడం
2. పేషంట్లకు దగ్గరగా ఉండే సిబ్బంది ఎన్95/మూడు లేయర్లతో ఉన్న సర్జికల్ మాస్కును ఎల్లప్పుడూ ధరించడం
3. పేషంట్లను కనీస దూరంలో ఉంచాలి (దాదాపు 6 ఫీట్లు లేదా రెండు భుజాల కొలతల దూరం)
4. మూడు లేయర్లతో ఉన్న సర్జికల్ మాస్కులను పేషంట్లతోపాటు వారి బంధువులకు అందజేయాలి.
5. పేషంట్లు మరియు వారి బంధువులు వెంటనే మాస్కులు ధరించేలా చూడాలి.
6. పేషంట్లు చైనా, ఇటలీ, కొరియా, ఇరాన్, జపాన్ (ఈ లిస్టు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెరుగుతుంది) వంటి దేశాల పర్యటన వివరాల ఆధారంగా మరిన్ని పూర్తి వివరాలు మరియు పరీక్షల నిమిత్తం నిర్ణయించిన పరిమిత ప్రాంతాలకు పేషంట్లను తరలించాలి. అలాంటి ప్రాంతాన్ని (పేషంట్ కేర్ ప్రాంతానికి దూరంగా) వెంటనే గుర్తించాలి.
7. పేపర్లను సర్క్యులేట్ చేయడానికి బదులుగా పేషంట్ కు సంబంధించిన అన్ని వివరాలు (పేరు, వయసు, మొబైల్ నంబర్, మరియు చిరునామా) ఎస్ఎంఎస్ /వాట్సాప్ ద్వారా సంబంధిత ఆసుపత్రి నోడల్ అధికారికి తెలియజేయాలి.
8. ప్రభుత్వ సౌకర్యాలున్నప్రాంతానికి పేషంట్ సొంత వాహనం/ప్రభుత్వ ఆంబులెన్సులో పేషంట్ ను తరలించాలి.
9. ప్రతి షిఫ్టులో పరిసరాలన్నింటిని హైపోక్లోరైట్ తో శుభ్రపరచాలి.
10. ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి వాడిన మాస్కులను జాగ్రత్తగా ధ్వంసం చేయాలి. అనుమానిత పేషంట్లను ఫోన్లో సంప్రదిస్తే పాటించాల్సిన మార్గదర్శకాలు:
    1. అలాంటి పేషంట్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నోడల్ ఆసుపత్రికి వెళ్లాలని ఆదేశించాలి.
    2. అలాంటి పేషంట్లు ప్రజా రవాణా సదుపాయాలను వినియోగించి ప్రయాణించరాదని అభ్యర్థించాలి.
    3. అలాంటి పేషంట్లకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నోడల్ ఆసుపత్రి హెల్ప్ లైన్ నంబర్ ను తెలియజేయాలి.

## 10. భారతదేశంలో ప్రస్తుత పరిస్థితిపై ఏర్పాటు చేసిన ప్రజారోగ్య శాఖలు ఏమిటి?

గురుగ్రామ్ లో ఓ పేటీఎం ఉద్యోగికి కొవిడ్-19 పాజిటివ్ అని నిర్ధారణ అయ్యాక భారతదేశంలో మొత్తం కరోనావైరస్ సోకిన బాధితుల సంఖ్య 29 కి చేరింది. జైపూర్ పర్యటనకు వచ్చిన 13 మంది ఇటలీ జాతీయుల్లో ఇన్ ఫెక్షన్ ఉన్నట్లు తేలింది. గతవారంలో రెండు పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఒకటి ఢిల్లీలో కాగా మరొకటి బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా పనిచేస్తున్న తెలంగాణలోని హైదరాబాద్ వాసిది.

**భారతప్రభుత్వం ఏం చేస్తోంది?**

- ఖాట్మాండూ, ఇండోనేషియా, వియత్నాం, మలేషియా వంటి దేశాలు సహా 12 దేశాల నుంచి ఇండియా వచ్చిన ప్రయాణికులకు స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించేలా చర్యలు చేపట్టింది.

- కొరతగా ఉన్న కొన్ని వైద్య పరికాలను చైనాకు ఎగుమతి చేయడంపై భారత్ 'పలు ఆంక్షలు' విధించింది. కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సూచనలకు అనుగుణంగా నివారణ చర్యలు చేపట్టింది.
- పారాసిటమాల్, టినిడాజోల్, మెట్రోనిడాక్సోల్, విటమిన్స్ బి 1, బి 6, బి 12, హార్మోన్ ప్రొజెస్టెరాన్ వంటి యాంటీబయాటిక్స్, విటమిన్లు మరియు హార్మోన్లు సహా దాదాపు 26 యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులు మరియు ఫార్ములేషన్ల ఎగుమతిపై తక్షణమే ఆంక్షలు విధించింది.
- వైరస్ ను అరికట్టడంతోపాటు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలకోసం తెలంగాణ ప్రభుత్వం రూ. 100 కోట్లు కేటాయించింది. కేసులను తెలియజేయడంలో నిర్లక్ష్య వహించకూడదని ప్రైవేటు ఆసుపత్రులకు ఆదేశాలు జారీ చేసింది. పేషంట్ల ఐసోలేషన్ కోసం మూడు ప్రత్యేక ఆసుపత్రులను ఏర్పాటు చేసింది.
- విదేశీడైమండ్ ప్రిన్సెస్ ఓడలో ప్రయాణిస్తున్న 16 భారతీయులకు కరోనా వైరస్ పాజిటివ్ అని తేలింది. క్వారంటైన్ పీరియడ్ ముగిసిన తర్వాత ఆరోగ్యంగా ఉన్న ప్రయాణికులు ఇండియా చేరుకున్నారు. ఓడలో ఉన్న3,711 మందిలో 132 మంది సిబ్బంది, 6 మంది ప్రయాణికులు సహా మొత్తం 138 మంది భారతీయులు ఉన్నారు.
- ఇటలీ, ఇరాన్, దక్షిణ కొరియా, జపాన్ లకు చెందినవారు ఇండియాలోకి అడుగుపెట్టకుండా ప్రభుత్వం మార్చి 3 దాకా వీసాలు /ఇ-వీసాలను రద్దు చేసింది.
- తప్పనిసరిగా ఇండియాకు ప్రయాణించే ప్రయాణికులు తగు ఆధారాలు చూపుతూ కొత్త వీసా జారీ కోసం సమీపంలోని భారత రాయబార కార్యాలయం /కాన్సులేట్ ల సంప్రదించాలని ప్రకటన జారీ చేసింది.
- సలహా మండలి ఇండియా పర్యటకు సిద్ధమైన జపాన్, దక్షిణ కొరియా జాతీయుల వీసాలు (వీఓఏ) కూడా మార్చి 3 వరకు రద్దు చేసింది.
- చైనాతో పాటు కొరియా, ఇరాన్ మరియు ఇటలీ వంటి దేశాలకు అనవసరమైన ప్రయాణాలు పెట్టుకోరాదని భారత్ తాజా ప్రయాణ సలహాను జారీ చేసింది.
- జనవరి 15, 2020 నుంచి చైనాలో పర్యటించిన వారితోపాటు రిపబ్లిక్ కొరియా, ఇరాన్ మరియు ఇటాలీ నుంచి ఇండియాకు చేరుకుంటున్న వారు మరియు ఫిబ్రవరి 10 నుంచి ఆ దేశాల్లో ప్రయాణించి భారత్ చేరుకున్నవారు 14 రోజుల పాటు క్వారంటైన్ లో ఉండేలా ఏర్పాట్లు చేసింది.
- అనవసరంగా సింగపూర్ ప్రయాణం కూడా పెట్టుకోవదని ప్రజలకు భారత్ సూచించింది.

మనుషుల్లో చేరే ఇన్ ఫెక్షన్లపై నిఘా, శాంపుల్ సేకరణకు మార్గదర్శకాలు, నివారణకు మార్గదర్శకాలు, క్లినికల్ మేనేజ్ మెంట్, ప్రయాణ సలహాలు, సూచనలతో పాటు ఎన్నోరకాల సలహాలు, సూచనలు భారత ప్రభుత్వం జారీ చేస్తోంది.భారత ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల కోసం కింద పేర్కొన్న లింకులను క్లిక్ చేయండి.

**భారత ప్రభుత్వం జారీ చేసిన కొవిడ్-19 మార్గదర్శకాలు**

- చైనా పర్యటించే ప్రయాణికుల కోసం తాజా ట్రావెల్ అడ్వైజరీ (197.27 KB)
  https://mohfw.gov.in/sites/default/files/Travel%20advisory%20revised.pdf
- కరోనా వైరస్ (2019-ఎన్ కొవ్) పాజిటవ్ లేదా అనుమానిత కేసులకు సంబంధించి డిశ్చార్జ్ పాలసీ (354.71 KB)
  https://mohfw.gov.in/sites/default/files/Corona%20Discharge-Policy.pdf
- కొత్త కరోనా వైరస్ (ఎన్ కొవ్) అనుమానిత/పాజిటివ్ కేసుల్లో తీవ్ర అక్యూట్ రెస్పిరేటరి వ్యాధి (ఎస్ఏఆర్ఐ) క్లినికల్ మేనేజ్ మెంట్ పై మార్గదర్శకాలు (174.06 KB)
  https://mohfw.gov.in/sites/default/files/Guidelines%20on%20Clinical%20management%20of%20severe%20acute%20respiratory%20illness.pdf

- మనుషుల్లో చేరే2019-ఎన్ కొవ్ ఇన్ ఫెక్షన్ నిఘాపై మార్గదర్శకాలు (399.24 KB)
  https://mohfw.gov.in/sites/default/files/Guidance%20document%20-%202019-nCoV.pdf
- ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో ఇన్ ఫెక్షన్ నివారణ మరియు నియంత్రణ మార్గదర్శకాలు (1.83 MB)
  https://mohfw.gov.in/sites/default/files/National%20Guidelines%20for%20IPC%20in%20HCF%20-%20final%281%29.pdf
- కొత్త కరోనా వైరస్ పేషంట్ల నమునాల సేకరణ, ప్యాకేజింగ్ మరియు రవాణా కోసం మార్గదర్శకాలు (853.42 KB)
  https://mohfw.gov.in/sites/default/files/5Sample%20collection_packaging%20%202019-nCoV.pdf

## 11. కొవిడ్-19 నియంత్రణకు ఆసుపత్రులు ఎలాంటి చర్యలు చేపడుతున్నాయి?

ప్రభుత్వ ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం కొవిడ్-19 అనుమానిత/సోకిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటు ఆసుపత్రుల్లో చేర్చుకోరాదు. అపోలో ఆసుపత్రులు ఎమర్జెన్సీ, ఓపీడీ (ఫిజిషియన్ ఆఫీసులు), అపోలో హెల్త్ చెక్ మరియు ఇంటర్నెషనల్ పేషంట్ లాంజ్ లకు వర్తించే **టెన్ పాయింట్ యాక్షన్ ప్లాన్** ను ప్రారంభించి అమలు చేస్తున్నాయి.

**కొవిడ్ యాక్షన్ టెన్**

1. సిబ్బంది ఎల్లప్పుడూ చేతులను పరిశుభ్రంగా ఉంచుకునేలా నిబంధనలు పాటించడం
2. పేషంట్లకు దగ్గరగా ఉండే సిబ్బంది ఎన్95/మూడు లేయర్లతో ఉన్న సర్జికల్ మాస్కును ఎల్లప్పుడూ ధరించడం
3. పేషంట్లను కనీస దూరంలో ఉంచాలి (దాదాపు 6 ఫీట్లు లేదా రెండు భుజాల కొలతల దూరం)
4. మూడు లేయర్లతో ఉన్న సర్జికల్ మాస్కులను పేషంట్లతోపాటు వారి బంధువులకు అందజేయాలి.
5. పేషంట్లు మరియు  వారి బంధువులు వెంటనే మాస్కులు ధరించేలా అభ్యర్థించాలి.
6. పేషంట్లు చైనా, ఇటలీ, కొరియా, ఇరాన్, జపాన్ (ఈ లిస్టు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెరుగుతుంది) వంటి దేశాల పర్యటన వివరాల ఆధారంగా మరిన్ని పూర్తి వివరాలు మరియు పరీక్షల నిమిత్తం నిర్ణయించిన పరిమిత ప్రాంతాలకు పేషంట్లను తరలించాలి. అలాంటి ప్రాంతాన్ని  (పేషంట్ కేర్ ప్రాంతానికి దూరంగా) వెంటనే గుర్తించాలి.
7. పేపర్లను సర్క్యులేట్ చేయడానికి బదులుగా పేషంట్ కు సంబంధించిన అన్ని వివరాలు (పేరు, వయసు, మొబైల్ నంబర్, మరియు చిరునామా) ఎస్ఎంఎస్ /వాట్సాప్ ద్వారా సంబంధిత ఆసుపత్రి నోడల్ అధికారికి తెలియజేయాలి.
8. ప్రభుత్వ సౌకర్యాలున్న ప్రాంతానికి పేషంట్ సొంత వాహనం/ప్రభుత్వ ఆంబులెన్సులో పేషంట్ ను తరలించాలి.
9. ప్రతి షిఫ్టులో పరిసరాలన్నింటిని హైపోక్లోరైట్ తో శుభ్రపరచాలి.
10. ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి వాడిన మాస్కులను జాగ్రత్తగా ధ్వంసం చేయాలి. అనుమానిత పేషంట్లను ఫోన్లో సంప్రదిస్తే పాటించాల్సిన మార్గదర్శకాలు:
    1. అలాంటి పేషంట్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నోడల్ ఆసుపత్రికి వెళ్లాలని ఆదేశించాలి.
    2. అలాంటి పేషంట్లు ప్రజా రవాణాలో ప్రయాణించరాదని అభ్యర్థించాలి.
    3. అలాంటి పేషంట్లకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నోడల్ ఆసుపత్రి హెల్ప్ లైన్ నంబర్ ను తెలియజేయాలి.

## 12. కరోనా వైరస్ గురించి అపోహలు మరియు వాస్తవాలు

కొవిడ్-19 గురించి కొన్ని సాధారణ అపోహలు ఇవి:

1. **న్యుమోనియా వ్యాక్సిన్లు కొవిడ్-19 నుంచి రక్షణ కల్పిస్తాయా?**

లేదు. న్యుమోనియా చికిత్సకు ఇచ్చే వ్యాక్సిన్లు ఈ వ్యాధి నుంచి రక్షించలేవు. ఈ వైరస్ కొత్తది మరియు విభిన్నమైంది. దీని నివారణకు కొత్త వ్యాక్సిన్ కనిపెట్టాల్సిన అవసరం ఉంది.

2. **మాస్కు ధరించినంత కాలం వైరస్ సోకదు ఇది నిజమా?**

వైరస్ నుంచి రక్షణపొందడానికి మీరు మాస్కు ధరించవచ్చు. మీరు ఇది వరకే వ్యాధి బారిన పడితే మాస్కు ధరించడం మరింత ఉపయోకరమన్నది వాస్తవం. సాధారణంగా ఎవరైనా దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు వెలువడే సూక్ష్మజీవులు ఇతరులకు సోకకుండా మాస్కులు నియంత్రిస్తాయి. అవి గాలిలో ఉండే సూక్ష్మ కణాలు పీల్చుకోవడాన్ని నియంత్రించడంలో పెద్దగా ప్రభావం చూపవు.

3. **కరోనా వైరస్ ను చంపడంలో హ్యాండ్ డ్రైయర్స్ బాగా పనిచేస్తాయా?**

లేదు. 2019-ఎన్ కొవ్ ను చంపడంలో హ్యాండ్ డ్రైయర్స్ ప్రభావవంతంగా పనిచేయవు. కొవిడ్-19 నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవడానికి అల్కాహాల్ ఆధారిత హ్యాండ్ రబ్ లేదా సబ్బు లేదా నీళ్లతోగానీ చేతులను తరచుగా శుభ్రపరుచుకోవాలి.

4. **నా పెంపుడు జంతువుల ద్వారా నాకు వైరస్ సోకుతుందా?**

కరోనా వైరస్ లు జంతువుల నుంచి మనుషులకు సోకేవి అయినప్పటికీ ఈ వైరస్ లు జంతువుల నుంచి మనుషులకు సంక్రమిస్తాయని కాదు. పెంపుడు జంతువుల నుంచి మనుషులకు ఈ వ్యాధి సంక్రమిస్తుందనడానికి ఆధారాలు లేవు. హాంకాంగ్ లోని ఓ సంఘటనతో అనారోగ్యంపాలయ్యే పెంపుడు జంతువులు మరియు వాటి యజమానుల మధ్య కొవిడ్-19 వ్యాప్తికి సంబంధించిన ఆందోళనలు మొదలయ్యాయి. హాంకాంగ్‌కు చెందిన ఓ మహిళకు చెందిన పెంపుడు కుక్క అనారోగ్యంపాలుకాగా దానిలో కొవిడ్-19 వైరస్ కలుగజేసే కొత్త కరోనా వైరస్ 'బలహీన పాజిటివ్'గా తేలిందని అక్కడి వైద్య అధికారులు తెలిపారు. కానీ, ఆ కుక్కలో కొవిడ్-19 లక్షణాలు లేవు. ముందుజాగ్రత్తగా కుక్కను క్వారెంటైన్ చేశారు.

ఎలాంటి వ్యాధులు సంక్రమించకుండా నివారించడానికి పెంపుడు జంతువును ముట్టుకున్నప్పుడు /పట్టుకున్నప్పుడు వెంటనే చేతులను సబ్బు మరియు నీళ్లతో శుభ్రపరుచుకుంటే మంచిది.

5. **చైనా నుంచి పార్సిల్ చేసిన వస్తువుల నుంచి నాకు వైరస్ సోకుతుందా?**

ఇది ఆలోచించాల్సిన అంశమే అయినప్పటికి, వాస్తవానికి చైనా నుంచి వచ్చే ప్యాకేజీలు లేదా లెటర్ల ద్వారా వైరస్ సోకే ప్రమాదం లేదు. ఎందుకంటే ఈ వైరస్ మానవ శరీరం వెలుపల ఎక్కువకాలం జీవించి ఉండదు. ఉపరితలంపై వైరస్ కొన్నిగంటల్లోనే నశిస్తుందని చాలామంది నిపుణులు చెబుతున్నారు.

6. **వెల్లుల్లి వంటి ఆహార పదార్థాలు ఈ వైరస్ వ్యాప్తిని నివారిస్తాయా?**

వెల్లుల్లితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. దీన్ని చాలామంది ఆహారంలో తీసుకుంటారు. వాస్తవానికి ఈ వైరస్ వ్యాప్తిని నివారించే ఆహారం అంటూ ఏది లేదు. ఆహార పదార్థాల ద్వారా వైరస్ ను కట్టడి చేయవచ్చనడానికి ఎలాంటి శాస్త్రీయ రుజువులు లేవు. అయితే రోగనిరోధక శక్తిని పెంచే పండ్లు, కూరగాలు తీసుకుంటూ ఆరోగ్యకరమై డైట్ ను పాటించడం మంచిది. ఫ్లూ గానీ కొవిడ్-19 గానీ ఇతర ఏ రకమైన ఇన్ ఫెక్షన్లను రోగనిరోధక శక్తి సమర్థవంతంగా ఎదుర్కొంటుంది.

7. **శరీరమంతా క్లోరిన్ లేదా అల్కాహాల్ చల్లడం వల్ల కొవిడ్-19 వైరస్ చనిపోతుందా?**

లేదు. ఇది వరకే శరీరంలో ప్రవేశించిన వైరస్ లు క్లోరిన్ లేదా అల్కాహాల్ చల్లడం వల్ల చనిపోవు. పైగా ఇలాంటి పదార్థాలు బట్టలు, కళ్లు, నోటిపై పడితే మరింత ప్రమాదకరం. (ఆధారం: ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)

Apollo HOSPITALS

## 13. కొవిడ్19కు ఆధారమేంటి?

పెద్ద వైరస్ ల కుటుంబానికి చెందినవి కరోనా వైరస్ లు. కొన్ని ప్రజల్ని అనారోగ్యానికి గురిచేస్తాయి. మరికొన్ని కుక్కలు మరియు పిల్లుల్లో సోకే కరోనా వైరస్ లు జంతువుల్లో వాప్తి చెందుతాయి. జంతువుల్లో సోకే కరోనావైరస్ లు మనుషులకు వ్యాప్తి చెంది, మనుషుల నుంచి మనుషులకు సోకడం అరుదు. ప్రస్తుత వైరస్ కొవిడ్–19ను కలుగజేసే వైరస్ గా అనుమానిస్తున్నారు.జంతువుల నుంచి మనుషులకు వ్యాప్తి చెందిన మిడిల్ ఈస్ట్ రెస్పిరేటరి సిండ్రోమ్ (మెర్స్), సివియర్ యక్యూట్ రెస్పిరేటరి సింద్రోమ్ (సార్స్) అనే రెండు కరోనా వైరస్ లకు మరో ఉదాహరణలు.

కొవిడ్–19ను కలుగజేసే సార్స్–కొవ్–2 వైరస్ అనేది ఒక బీటాకరోనా వైరస్ (మెర్స్–కొవ్ మరియు సార్స్–కొవ్ లాంటిది). ఈ మూడు వైరస్ ల మూలాలు గబ్బిలాల్లో ఉన్నాయి. ఈ పరిణామక్రమం చైనా పేషంట్లలో మొదట్లో వెల్లడయిన అంశాలు అమెరికా పేషంట్లలో గుర్తించిన లక్షణాలకు దగ్గరగా ఉన్నాయి. ఈ ఒక్క అంశమే జంతువుల నుంచి ఈ వైరస్ పుట్టినట్లుగా సూచిస్తోంది.

ఈ వ్యాధి ప్రారంభమైన చైనా హుబై ప్రావిన్సులోని వుహాన్ పేషంట్లలో ఈ వైరస్ లక్షణాలు పెద్దమొత్తంలో సముద్ర ఆహారం మరియు బతికున్న జంతువులను అమ్మే మార్కెట్ల ద్వారా జంతువుల నుంచి మనుషులకు వ్యాప్తించి ఉంటుందని మొదట్లో భావించారు. ఆ తర్వాత అంతకంతకు పెరుగుతున్న పేషంట్లను పరిశీలించిస్తే దీనికి జంతు మార్కెట్లతో సంబంధం లేదని, మనుషుల నుంచి మనుషులకు వ్యాప్తి చెందుతోందని తెలిసింది. మనుషుల నుంచి మనుషులకు సోకిన ఈ వైరస్ చైనాను దాటి మరిన్ని దేశాలకు పాకింది. (ఆధారం: సీడీసీ)

## 14. రిఫ్రిజిరేటర్లలో నిల్వ ఉంచిన ఆహారం లేదా ఇతర పద్ధతుల్లో నిల్వ ఉంచిన ఆహారాన్ని తినడం ద్వారా కొవిడ్–19 వ్యాప్తి చెందుతుందా?

కరోనావైరస్ లు సాధారణంగా శ్వాస సంబంధ తుంపర్ల ద్వారా వ్యక్తి నుంచి వ్యక్తికి సోకుతుందని ప్రాథమికంగా నిర్ధారణ అయింది. ప్రస్తుతానికైతే కొవిడ్–19 వ్యాప్తికి ఆహారానికి ఉన్న సంబంధంపై ఎలాంటి ఆధారం లేదు. సాధారణ ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఆహారం వండే ముందు లేదా ఆహారం తినే ముందు ప్రతిసారి చేతులను సబ్బుతోగానీ లేదా నీళ్లతో 20 సెకన్లపాటు శుభ్రపరుచుకోడం తప్పనిసరి. రోజులో బాత్రూమ్ వెళ్లిన ప్రతిసారి లేదా చీదినప్పుడు, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడల్లా చేతులను శుభ్రపరుచుకోవాలి.

వైరస్ సోకిన ఉపరితలం లేదా వస్తువులను తాకి అవే చేతులతో నోరు, ముక్కు, కళ్లు ముట్టుకున్నప్పుడు వ్యక్తికి కొవిడ్–19 సోకే అవకాశముంది. అయితే వైరస్ వ్యాప్తికి ఇది ప్రధాన మార్గమైతే కాదు.

ఉపరితలంపై ఎక్కువకాలం జీవించనందున రిఫ్రిజిరేటర్లలో నిల్వ ఉంచిన ఆహారం లేదా ఘనీభవించిన ఉష్ణోగ్రతలో నిల్వ ఉంచడం లేదా ప్యాకింగ్ చేసిన రోజులు, వారాలపాటు రవాణా చేసే ఆహార పదార్థాలకు ఈ వైరస్ సోకే ప్రమాదం చాలా తక్కువ. (ఆధారం: సీడీసీ)

## 15. కొవిడ్–19 వల్ల కలిగే సమస్యలు ఏమిటి?

కొవిడ్–19 సోకిన కొంత మంది తీవ్ర అనారోగ్యం బారిన పడతారు. వయోవృద్ధులు మరియు మధుమేహం లేదా గుండె సంబంధ సమస్యలతో బాధపడుతున్న వారు అధికంగా ఈ వైరస్ బారిన పడే ప్రమాదం ఉంది. అలాంటివారిలో శ్వాసతీసుకోవడంలో నొప్పి, శ్వాసతీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడటంతో పాటు ఇతర తీవ్ర శ్వాససంబంధ లక్షణాలు అభివృద్ధి చెందుతాయి. కోలుకోవడానికి కొన్ని వారాలు,ఇంకా ెఎక్కువ సమయం పట్టొచ్చు.

డబ్ల్యూహెచ్ఓ ప్రకారం 80 శాతం ప్రజలు ప్రత్యేక చికిత్స అవసరం లేకుండానే కొవిడ్–19 నుంచి కోలుకున్నారు. 15 నుంచి 20శాతం కేసులు తీవ్రంగా ఉన్నాయి. కొవిడ్–19తో బాధితులకు వైరస్ నుంచి మరిన్ని సమస్యలు రాకుండా ం నివారించడానికి ఆసుపత్రిలో చికిత్స అవసరం. వైరస్ పేషంట్లలో ఉత్పన్నమయ్యే సమస్యలు:

- న్యుమోనియా
- సివియర్ అక్యూట్ రెస్పిరేటరి సింద్రోమ్ (సార్స్)
- యక్యూట్ రెస్పిరేటరి డిస్ట్రెస్ సింద్రోమ్ (ఏఆర్ డీఎస్)

- కిడ్నీ ఫెయిల్యూర్
- సెప్సిస్

వ్యాధి తీవ్రతరమైనప్పుడు మరణం సంభవించే ప్రమాదం కూడా ఉంది. సాధారణంగా ఒక వ్యక్తికి వివిధ రకాల వ్యాధులు ఉంటే ఒక వ్యాధికి చికిత్స అందిస్తున్నప్పుడు మరోవ్యాధికి ఇన్ ఫెక్షన్ సోకినప్పుడు ఇలాంటిది జరుగుతుంది. పేషంట్లలో వ్యాధి తీవ్రతకు 1.4శాతం నుంచి 2శాతం వరకు మరణాలు చోటుచేసుకున్నాయి.

## 16. కొవిడ్-19 వ్యాప్తి నేపథ్యంలో పెంపుడు జంతువులు లేదా ఇతర జంతువుల గురించి ఆందోళన చెందాలా?

ప్రస్తుతానికైతే అవసరం లేదు. కొవిడ్-19 జంతువుల వల్ల వ్యాప్తి చెందినట్లు అనుమానాలున్నా, ప్రస్తుతం ఇది వ్యక్తి నుంచి వ్యక్తికి వ్యాప్తి చెందుతోంది. అందువల్ల, పెంపుడు జంతువులు, ఇతర జంతువుల ద్వారా కొత్త కరోనా వైరస్ ల ఇన్ ఫెక్షన్లు వస్తాయని ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

హాంకాంగ్ లో జరిగిన సంఘటనతో అనారోగ్యంపాలయ్యే పెంపుడు జంతువులు మరియు వాటి యాజమానుల మధ్య కొవిడ్-19 వ్యాప్తికి సంబంధించిన ఆందోళనలు మొదలయ్యాయి. హాంకాంగ్‌కు చెందిన ఓ మహిళ పెంపుడు కుక్క అనారోగ్యం బారిన పడగా దానిలో కొవిడ్-19 వైరస్ కలుగజేసే కొత్త కరోనా వైరస్ 'బలహీన పాజిటివ్'గా తేలిందని అక్కడి వైద్య అధికారులు తెలిపారు. కానీ, ఆ కుక్కలో కొవిడ్-19 లక్షణాలు లేవు. ముందుజాగ్రత్తగా కుక్కను క్వారెటైన్ చేశారు.

హాంకాంగ్ వ్యవసాయ, మత్స్య మరియు జంతు పరిరక్షణ సంస్థ కుక్కను పరీక్షిస్తూ, దాన్ని ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. 'వాతావరణ కాలుష్యం' వల్ల కుక్కలో పాజిటివ్ లక్షణాలు కనిపించి ఉండొచ్చని, కుక్కను నిరంతరం పరీక్షించి, సమీక్షిస్తామని సంస్థ వివరించింది. పెంపుడు జంతువుల నుంచి యజమానులకు, ఇతర జంతువుల నుంచి జనానికి వైరస్ సోకడం లేనందున ఇతర సమాచారం వచ్చే వరకు అన్ని పెంపుడు జంతువుల యజమానులు ధైర్యంగా ఉండొచ్చు.

కానీ, జంతువులు ఇతర వ్యాధులు వ్యాప్తి చేసే అవకాశం ఉన్నందున వాటి పరసరాలలో ఉండే ముందు, ఆ తర్వాత మీ చేతులను ఎల్లప్పుడూ కడుక్కోవడం మంచిది. (ఆధారం: వెబ్ ఎండీ మరియు సీడీసీ)

## 17. ఒకవేళ నాకు కొవిడ్-19 సోకితే పెంపుడు జంతువులు లేదా ఇతర జంతువులకు దూరంగా ఉండాలా?

మీకు కొవిడ్-19 వైరస్ సోకితే లేదా వైరస్ అనుమానితులుగా తేలితే ఇతర వ్యక్తులు మరియు మీ ఇంట్లో ఉండే జంతువులకు దూరంగా ఉండండి. మీరు ఇతరులకు దూరంగా ఉంటూ సాధ్యమైనంత వరకు ఒక గదికి పరిమితం కావాలి. దీంతోపాటు వీలైతే మీరు బాత్రూమ్ ను విడిగా వినియోగించాలి. కొవిడ్-19 సోకితే వ్యక్తులకు దూరంగా ఎలా ఉంటారో అలాగే జంతువులు, పెంపుడు జంతువులకు కూడా దూరంగా ఉండాలి. మీరు కొవిడ్-19 పేషంట్ అయితే పెంపుడు జంతువులను దగ్గరికి తీసుకోవడం, అవి మిమ్మల్ని ముద్దు పెట్టుకోవడం/నాకడం వంటివి చేయకుండా జాగ్రత్త పడాలి. మీరు తినే ఆహారాన్ని వాటికి పెట్టకూడదు. మీరు వైరస్ పేషంట్ అయితే, మీ పెంపుడు జంతు సంరక్షణ మీదే అయితే, జంతువుల పరిసరాల్లో మీరు తప్పనిసరిగా ఉండాల్సిన పరిస్థితి ఎదురైతే ముందు, తర్వాత మీ చేతులను శుభ్రపరుచుకోవాలి మరియు ముఖానికి మాస్కు ధరించాలి.

## 18. వైరస్ ఎలా వ్యాప్తి చెందుతుంది?

కొవిడ్-19 సోకిన వ్యక్తి దగ్గినప్పుడు, శ్వాస వదిలినప్పుడు అతని నోరు లేదా ముక్కు నుంచి వెలువడే తుంపర్ల ద్వారా వ్యక్తి నుంచి వ్యక్తికి వ్యాధి సోకుతుంది. తుంపర్లు బాధితుడి చుట్టూ ఉన్న ఉపరితలంపైనా మరియు వస్తువులపైనా పడతాయి. ఈ ఉపరితలం లేదా వస్తువులు

తాకి తమ చేతులతో కళ్లు, ముక్కు, నోటిని ముట్టుకుంటే కూడా కొవిడ్-19 సోకుతుంది. వీటితోపాటు కొవిడ్-19 సోకిన వ్యక్తి దగ్గినప్పుడు, లేదా శ్వాస వదిలినప్పుడు వెలువడే తుంపర్లలో గాలి పీల్చినప్పుడు కొవిడ్-19 సోకుతుంది. అందువల్ల ఈ వ్యాధి సోకిన వ్యక్తికి కనీసం ఒక మీటరు (3 ఫీట్లు) దూరంగా ఉండటం తప్పనిసరి.

గాలి ద్వారా జరిగే సంక్రమణపై పరిశోధన కొనసాగుతోంది. అంతుచిక్కని లక్షణాలతో సంక్రమించడం లేదా సంక్రమించడం వివరించలేనిదిగా ఉండటంతో ఇది ఈ మధ్యనే 'వేగంగా వ్యాప్తిచెందే' హోదాను పొందింది.

## 19. కరోనా వైరస్ వల్ల పిల్లలకు కూడా ప్రమాదమా?

కొవిడ్-19ను కలుగజేసే కొత్త కరోనావైరస్ ఇప్పటివరకు 90,000మంది కి సోకడంతోపాటు 3000 మంది చనిపోయారు. అందువల్ల తల్లిదండ్రులు పిల్లల విషయమైన ఆందోళనచెందడం సహజం. అయితే, పెద్దలతోపోల్చితే పిల్లల్లో ఈ వ్యాధి తక్కువగా ఉంది మరియు మరణాలు కూడా చాలా తక్కువగా ఉన్నాయి.
చైనాలో నమోదైన 44,000 పాజిటివ్ కేసుల్లో తొమ్మిది లేదా అంతకంటే తక్కువ వయసున్న వారిలో ఒక శాతానికి తక్కువగా, కేవలం 416 పాజిటివ్ కేసులు మాత్రమే పిల్లల్లో నమోదయ్యాయి. ఇప్పటి వరకు ఈ వయసుల వారిలో ఎలాంటి మరణాలు సంభవించలేదు.

అయినప్పటికీ ఇన్ ఫెక్షన్లు సోకిన పిల్లల సంఖ్య తక్కువగా ఉండటం అస్పష్టంగా ఉంది, ఎందుకంటే:

- ఈ వైరస్ సోకిన పిల్లల సంఖ్య తక్కువగా ఉండటం
- ఈ వైరస్ తక్కువ సంఖ్యలో పిల్లలకు సోకుతుండటం, లేదా
- తీవ్ర వ్యాధి లక్షణాలతో చికిత్స పొందుతున్న పిల్లలు తక్కువ సంఖ్యలో ఉండటం

అయితే పిల్లలకు వైరస్ సోకితే (తేలికపాటి లక్షణాలు అయినప్పటికి), కొవిడ్-19 వ్యాప్తిలో పిల్లలకు సంబంధించినంత వరకు ఆందోళనకరమే. పిల్లలు ఒక్కచోట కుదురుగా ఉండకపోవడం, గ్రూపులుగా కలిసిపోవడంతో అధికశాతం వైరస్ ను విసర్జించడం వల్ల వ్యాధి తీవ్రత ప్రమాదం తక్కువగా ఉంటుంది. పాఠశాలస్థాయి వయసున్న పిల్లలకు ఇన్ ఫ్లూయంజా సోకకుండా నివారించడంలో సమాజం వ్యూహాత్మక నియంత్రణ పాటించాలి.

Apollo HOSPITALS

## 20. మాంసం తినడం వల్ల వైరస్ సోకుతుందా, ఒకవేళ సోకితే ఎలాంటి ఆహారం వల్ల సోకుతుంది? నేను కొన్ని రోజుల క్రితం చికెన్/ మటన్ / బీఫ్/ పోర్క్ తిన్నాను. నేను కొవిడ్-19 స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవాలా?

గబ్బిలాల నుంచి ఈ వైరస్ ప్రబలిందని భావిస్తున్నప్పటికీ మాంసం (చికెన్ / మటన్ / బీఫ్ / పోర్క్) తినడం వల్ల కరోనా వైరస్ సోకుతుందనడానికి ఎలాంటి ఆధారాలు లేవు.

కొవిడ్-19 సోకిన వ్యక్తి దగ్గినప్పుడు, శ్వాస వదిలినప్పుడు అతని నోరు లేదా ముక్కు నుంచి వెలువడే తుంపర్ల ద్వారా వ్యక్తి నుంచి వ్యక్తికి వ్యాధి సోకుతుంది. తుంపర్లు బాధితుడి చుట్టూ ఉన్న ఉపరితలంపైనా మరియు వస్తువులపైనా పడతాయి. ఈ ఉపరితలం లేదా వస్తువులు తాకి తమ చేతులతో కళ్లు, ముక్కు, నోటిని తాకినా కూడా కొవిడ్-19 సోకుతుంది. వీటితోపాటు కొవిడ్-19 సోకిన వ్యక్తి దగ్గినప్పుడు, లేదా శ్వాస వదిలినప్పుడు వెలువడే తుంపర్లలో గాలి పీల్చినప్పుడు కొవిడ్-19 సోకుతుంది. అందువల్ల ఈ వ్యాధి సోకిన వ్యక్తికి కనీసం ఒక మీటరు (3 అడుగులు) దూరంగా ఉండటం తప్పనిసరి.

21. మా వద్ద /ఇంటి వద్ద  వయోవృద్ధులు/ వ్యక్తులు ఉన్నారు. వైరస్ నుంచి పెద్దవాళ్లను రక్షించడానికి తీసుకోవాల్సిన ప్రత్యేక సంరక్షణ చర్య ఏమిటి?

కొవిడ్-19ను కలుగజేసే కొత్త కరోనా వైరస్ అన్ని వయసుల వారికి సోకే అవకాశం ఉంది. వృద్ధులు,  వయసు రీత్యా పెద్దవాళ్లు, అస్తమా, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ వైరస్ సోకితే అది త్వరగా అభివృద్ధి చెంది మరింత అనారోగ్యానికి గురిచేసే అవకాశాలున్నాయి.

వైరస్  నుంచి రక్షించుకోవడానికి అన్ని వయసులవారు తగు జాగ్రత్తలు పాటించాలి. ఉదాహరణకు శుచి, శుభ్రత మరియు శ్వాసకోశ పరిశుభ్రత పాటించాలి.  పాటించాల్సిన సాధారణ జాగ్రత్తలు:

- సంప్రదాయబద్ధంగా రెండు చేతులు జోడించి 'నమస్కారం'తో పలుకరించండి.
- చేతులను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోండి.
- దగ్గు, తుమ్ములు వంటి శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నలక్షణాలతో ఉన్నవారికి దూరంగా ఉండండి.
- దగ్గు లేదా ముక్కు కారడం వంటి శ్వాసకోశ సంబంధ లక్షణాలతో బాధపడుతుంటే మాస్కు ధరించండి
- శ్వాసకోశ సంబంధ పరిశుభ్రత /దగ్గినప్పుడు తగు జాగ్రత్తలు పాటించండి.
- పరిశుభ్రమైన, బాగా ఉడికిన ఆహారాన్నే తీసుకోండి. ఆహార పరిశుభ్రతను పాటించండి
- బతికున్న జంతువుల అమ్మకాలు జరిపే మార్కెట్లు లేదా జంతువులను వధించే ప్రాంతాలకు వెళ్లకండి.

**దగ్గేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

అన్ని వేళలా చేతులను పరిశుభ్రంగా ఉంచుకోండి. చేతులను సబ్బు మరియు నీళ్లతో లేదా 60-95శాతం (70శాతం-80శాతం ఉన్నవాటికి ప్రాధాన్యత) ఉన్న అల్కాహాల్ ఆధారిత హ్యాండ్ రబ్ తో కడుక్కోండి.

- దగ్గుతున్నా లేదా తుమ్ముతున్న వ్యక్తికి కనీసం ఆరు ఫీట్ల దూరం / రెండు భుజాల దూరంగా ఉండండి.
- దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు చేతులను కాకుండా మోచేతులను ముఖానికి అడ్డుగా పెట్టుకోండి.
- దగ్గడానికి మరియు తుమ్మడానికి వీలైనప్పుడల్లా డిస్పోజబుల్ టిష్యూలను వాడండి
- వినియోగించిన టిష్యూను వెంటనే సంబంధిత చెత్తబుట్టలో పడేయండి మరియు చేతులను శుభ్రపరుచుకోండి
- మీ సమీపంలో దగ్గుతున్నా లేదా తుమ్ముతున్న వ్యక్తికి ఒక సర్జికల్ మాస్కు సాయం చేయండి.

**ఆధారాలు:**

1. మార్చి 2, 2020న జారీ చేసిన అపోలో కొవిడ్-19 అడ్వైజరీ
2. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)
3. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ (ఎంఓహెచ్ఎఫ్ డబ్ల్యూ)
4. వెబ్ఎండీ
5. వ్యాధి నియంత్రణ మరియు నివారణ సంస్థ (సీడీసీ)

6. హార్వర్డ్ ఎడ్యుకేషన్